వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం మరింత విస్తృతం

ప్రభుత్వ విప్ శ్రీనివాస్

భీమవరం: పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించడానికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం మరింత విస్తృతపర్చడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మరొక వరం అందించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయం వద్ద ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకానికి సీఎం జగన్ మరింత ఊపిరిపోసి వైద్యం ఖర్చును రూ. 25 లక్షల వరకు ఉచితంగా పొందే విధంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. పేదల పక్షపాతిగా రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతుందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. పేదలు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యసేవలు ఇప్పటివరకు కేవలం రూ. 5 లక్షలు విలువైన వైద్యం పొందుతుండగా ఉచిత ఆరోగ్యశ్రీ సౌకర్యాన్ని ఇక నుంచి రూ. 25 లక్షల వరకు పొందే వెసులుబాటు కల్పించారన్నారు. జిల్లాలోని 30 ప్రైవేటు, నాలుగు ఏరియా హాస్పటల్స్, మూడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, 34 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఆరోగ్యశ్రీ హాస్పిటల్స్‌గా నమోదయ్యాయని వీటిలో ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని శ్రీనివాస్ వివరించారు. జనవరి 1 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రజలు చిన్నచిన్న వ్యాధులను కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించిందని యాప్‌ను ప్రతి ఒక్కరు డౌన్ లోడ్ చేసుకుని మరిన్ని వివరాలను తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ కీర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, రేవూరి గోగురాజు, తిరుమాని ఏడుకొండలు, నల్లం రాంబాబు, గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కోమటి రాంబాబు, గంటా సుందరకుమార్, నామన మహేష్, కోడె యుగంధర్, కందికట్ల ఎడ్వర్డ్, పేరిచర్ల సత్యనారాయణ రాజు, కొప్పర్తి వీర రాఘవులు, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, కొల్లి ప్రసాద్, కరీముల్లా భాష, చిగురుపాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.


భీమవరంలో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్

పాముకాటు మృతుడి కుటుంబానికి సాయం

పాముకాటుకు గురై మరణించిన భీమవరం మండలం తాడేరు గ్రామానికి చెందిన పెంటపాటి పరశురాముడు కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల నగదు పత్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మంగళవారం మృతుడి భార్య మంగతాయారుకు అందజేశారు. ఇటీవల పొలం పనులకు వెళ్లిన పరుశురాముడు పాముకాటుకు గురై మరణించాడు. దీంతో ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం నుంచి రూ. 5 లక్షల మంజూరు కాగా ఆమొత్తాన్ని మంగతాయారు బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు.

క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ


నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మోషేనురాజు

భీమవరం: ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు ఆవిష్కరించారు. మంగళవారం భీమవరంలోని నివాసంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మోషేనురాజు బ్రహ్మకుమారిలను అభినందిస్తూ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రహ్మకుమారీలు మోషేనురాజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి రేవతి, మాలతి, కాశీ విశ్వేశ్వరరావు, బాబురావు, మాలకొండయ్య పాల్గొన్నారు.

గాయపడిన కృష్ణ జింక మృతి


మృతి చెందిన కృష్ణ జింకను పరిశీలిస్తున్న వైద్యులు, చిత్రంలో ఫారెస్ట్ అధికారి

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని పెద తాడేపల్లి గ్రామంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో గాయపడిన కృష్ణ జింక మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సోమవారం రాత్రి రెండు కృష్ణ జింకలు కొట్టుకోవడంతో ఒక కృష్ణజింకకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆ జింక మృతి చెందింది. ఫారెస్ట్ అధికారి పర్యవేక్షణలో కృష్ణ జింకకు పశువైద్యాధికారి టీవీ.విజయ్‌కుమార్ పంచనామా నిర్వహించారు. రెండు జింకలు కొట్టుకోవడంతో ఒక జింక మృతి చెందినట్లు డాక్టర్ విజయ్‌కుమార్ ధ్రువీకరించారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో తణుకు విద్యార్థినుల ప్రతిభ

తణుకు టౌన్: కాకినాడలోని ఐడియల్ కళాశాలలో ఈ నెల 17న నిర్వహించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ మహిళల బాస్కెట్ బాల్ ఇంటర్ కాలేజియేట్ జట్టు ఎంపిక పోటీల్లో తమ విద్యార్థినులు బహుమతులు సాధించినట్లు తణుకు ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణ తెలిపారు. ఈపోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు, కె.స్వాతి, కె.జయశ్రీ, జి.అనూష, ఎం.భువన, సీహెచ్ మధులత, పి.రమ్య, పి.షారోన్, యూఎన్‌డీ భవానీ విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, పీడీ ఎం.రత్నకుమారి అభినందించారు.

మస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

తాడేపల్లిగూడెం రూరల్: ఉపాధి హామీ పథకంలో మస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం మేట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వనాథ్ మాట్లాడుతూ కూలీలకు కనీస వేతనం వచ్చేలా కొలతలు ఇవ్వాలన్నారు. జాబ్‌కార్డులను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని సూచించారు. మాస్టర్ ట్రయినీ పి.రంగరాజు శిక్షణనిచ్చారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ జే.థామస్, టీఏ సుమలత పాల్గొన్నారు.

అత్తిలిలో..

అత్తిలి: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలను పని ప్రదేశానికి నిర్ణీత సమయానికి తీసుకురావాల్సిన బాధ్యత మేట్లదేనని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి వీరాస్వామి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మేట్లకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ పని ప్రదేశంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. 2024-25 సంవత్సరానికి గాను పనుల ప్రణాళికకు బడ్జెట్ రూపొందించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ వరప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ నవ్యలత, కంప్యూటర్ ఆపరేటర్ బోసు పాల్గొన్నారు.

చింతపర్రులో వికసిత్ సంకల్ప యాత్ర

పాలకొల్లు అర్బన్: కేంద్రప్రభుత్వం అమలు చేసే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు చెప్పారు. మండలంలోని చింతపర్రులో మంగళవారం నిర్వహించిన వికసిత్ సంకల్పయాత్ర అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకుడు ఉన్నమట్ల కబర్ధి, మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్, పశువైద్యులు డా.వరప్రసాద్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు మండలస్థాయి చెకుముకి సంబరాలు

భీమవరం: విద్యా శాఖ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండల, పట్టణకేంద్రాల్లో చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రేపాక వెంకన్నబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 10న పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాల్లో 250 పాఠశాలల్లోని 14 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. గురువారం నిర్వహించే సంబరాలు సందర్భంగా మండల స్థాయిలో తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో చెకుముకి పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే జనవరి 7న జిల్లాస్థాయి పరీక్షను భీమవరంలో నిర్వహిస్తామని వెంకన్నబాబు వివరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్ప విద్యుత్ ఉప కేంద్ర పరిధిలో బుధవారం నూతనంగా 11 కేవీ విద్యుత్‌వైర్లు ఏర్పాటు నిమిత్తం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ మంగళవారం విలేకరులకు తెలిపారు. గొల్లవానితిప్ప, ఎల్‌వీఎన్ పురం, సీఏడీ కంపెనీ, పల్లిపాలెం ఏరియాలకు మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్


భీమవరం (ప్రకాశంచౌక్): 26వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


భీమవరం అర్బన్: ఎల్‌వీఎన్ పురంలో లబ్ధిదారులకు బ్రోచర్‌ను అందిస్తున్న తిరుమాని ఏడుకొండలు

భీమవరం (ప్రకాశంచౌక్): రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధ్యక్షుడు, కోడే యుగంధర్, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమబాల, కామన నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని 26వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం వార్డ్ ఇంచార్జ్ గనిశెట్టి సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వార్డులో వైఎస్సార్ సీపీ నాయకులు ర్యాలీ నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రేవూరి గోగురాజు, నల్లం రాంబాబు, గంటా సుందర్ కుమార్, కందికట్ల ఎడ్వర్డ్, ముద్దుల కరుణాకర్, మానేపల్లి నాగన్న బాబు, కరిముల్లా భాష, చిగురుపాటి సందీప్, పత్తివాడ రాజేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, పాలపర్తి జోనా, తుళ్లూరు చంటి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వీఎన్ పురం గ్రామంలో..

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్ రెడ్డి సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు నుంచి 10 లక్షల వరకు మేలు చేయడంతో ఏ ఇంటికి వెళ్లినా అభిమానం, ఆప్యాయతతో పలకరిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలంలోని ఎల్‌వీఎన్‌పురం గ్రామంలో రెండో రోజు మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గత నాలుగున్నరేళ్లలో గ్రామానికి చేసిన అందిన సంక్షేమ లబ్ధి, జరిగిన అభివృద్ధి గురించి వైఎస్సార్ సీపీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా తిరుమాని ఏడుకొండలు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసినప్పుడే నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోయిందన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, సర్పంచ్ కేతా నాగబాబు, ఎంపీటీసీ సభ్యుడు వీరవల్లి శ్రీనివాస్, కుడిపుడి సత్యనారాయణ, ఇళ్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో పేదలు ఆర్థికాభివృద్ధి

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో పేద ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు తెలిపారు. కోలనపల్లి, సీసలి గ్రామాల్లో ఆంధ్ర రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమంపై ఏర్పాటు చేసిన బోర్డును ప్రారంభించి, వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరించారు. వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమాన్ని, అదేవిధంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని తెలియజేశారు. నాడు- నేడు పథకంతో పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని చెప్పారు. గ్రామ ప్రజలంతా విజ్ఞత ఆలోచించి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా పీవీఎల్ నరసింహరాజును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఇదే విషయాన్ని గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి గృహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు తెలియజేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న నాగరాజు, ఏసురాజు, శ్రీనివాసరాజు పెనుమత్సరంగరాజు, ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.


కోలనపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్, నాయకులు

విజయవంతంగా డల్హౌస్ ట్రెక్కింగ్ క్యాంప్

భీమవరం: యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఇండియా(వైహెచ్ఏఐ) ఆధ్వర్యంలో హిమాచల్‌ప్రదేశ్‌లోని డల్హౌస్‌లో ఈ నెల 10 నుంచి ఆరురోజులపాటు నిర్వహించిన నేషనల్ హిమాలయన్ డల్హౌసీ స్నో ట్రెక్కింగ్, ట్రైనింగ్ ఎక్స్‌పెడిషన్‌లో భీమవరం యూనిట్ సభ్యులు 10 మంది సభ్యులు పాల్గొన్నారని యూనిట్ చైర్మన్ మట్లపూడి సత్యనారాయణ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ క్యాంపులో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది పాల్గొనగా భీమవరం యూనిట్‌కు చెందిన జానపాటి మధుసూధనరావు, కటికరెడ్డి వెంకటరత్నం, పాదిలపు స్వామి, మంతెన పల్లాలరాజు, ఇంటి ఉదయభాస్కర్, పుల్లా దుర్గాప్రసాద్, వోలేటి లక్ష్మణరావు , భాస్కర పెద్దిరాజు, లక్ష్మీపతిరాజు, శ్యామసుందరరాజు సాహసవంతమైన ట్రెక్కింగ్ ఎక్స్‌పెడేషన్‌లో పాల్గొనే అరుదైన అవకాశం దక్కించుకుని న్యూ ఢిల్లీ, ధర్మాసాల, డల్హౌస్, కాలాటోప్, మంగళ్, అమృతసర్, వాగాబోర్డర్ తదితర ప్రదేశాలు సందర్శించి విజయవంతంగా మంగళవారం భీమవరం తిరిగివచ్చారన్నారు. డల్హౌస్ ట్రెక్కింగ్ బృందానికి యూనిట్ కార్యదర్శి నందమూరి రాజేష్, కోశాధికారి బొండా శ్రీరామ్, తాళ్లపూడి గాంధీ, బోనం పాండురంగారావు తదితరులు అభినందనలు తెలిపారు.


డల్హౌస్ ట్రెక్కింగ్ క్యాంప్‌లో పాల్గొన్న భీమవరం వైహెచ్ఏఐ సభ్యులు

ఫెన్సింగ్ పోటీల్లో ఎస్ఆర్‌కేఆర్ విద్యార్థుల ప్రతిభ

భీమవరం: విజయవాడ వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్‌టీయూకే సెంట్రల్‌జోన్ ఫెన్సింగ్ పోటీల్లో భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పలు పతకాలను సొంతం చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి మూడు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో ఎం.వెంకటేష్ ఫాయిల్ విభాగంలో బంగారు పతకం సాధించగా ఎం.లీలాకృష్ణ సాబిరి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. పతకాలు సాధించిన ఇద్దరు విద్యార్థులు ఈనెల 25 నుంచి మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో నిర్వహించే సౌత్ వెస్ట్‌జోన్ పోటీల్లో జేఎన్‌టియూకే బృందం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఫిజికల్ డైరెక్టర్ పి.సత్యనారాయణరాజు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాలలో అభినందించారు. వీరితోపాటు వై సుభాష్‌చంద్రకుమార్ ఎప్పీ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యక్షుడు సాగి ప్రసాద్ రాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ, కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు రామరాజు, సాగి విఠల్‌రంగ రాజు, కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, కళాశాల ప్రిన్సిపల్ కేవీ మురళీకృష్ణంరాజు తదితరులు అభినందించారు.


ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఆనందంగా క్రిస్మస్ పండుగ

ఆకివీడు: క్రిస్మస్ పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకుంటున్నారని మండల బూత్ కన్వీనర్, సేవా సంస్థ అధ్యక్షుడు అంబటి రమేష్ చెప్పారు. మండలంలోని అజ్జమూరు గరువులోని కల్వరి బాప్టిస్ట్ చర్చి ఆవరణలో సోమవారం రాత్రి ఐక్య క్రిస్మస్ ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ ఐక్యతను చాటుతుందన్నారు. మరో ముఖ్యఅతిథి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, రాష్ట్ర డైరెక్టర్ పళ్లెం అరుణ కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బందెల ప్రమీలా, అంతర్జాతీయ ప్రసంగీకులు ఐడీ సుకుమార్, స్త్రీల సమాజం, యువజన సంఘం, సండే స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా మండలంలోని చర్చిలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. పలు చోట్ల భారీ నక్షత్రాలను ఏర్పాటు చేశారు. చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.


అజ్జమూరు గరువు ప్రాంతంలో కల్వరి బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రిస్మస్ కేకును కట్ చేస్తున్న దృశ్యం

అపరిశుభ్రతతోనే వ్యాధులు

తాడేపల్లిగూడెం రూరల్: అపరిశుభ్రతతోనే వ్యాధులు ప్రబలుతాయని మలేరియా తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. మంగళవారం మండలంలోని మోదుగ గుంటగ్రామంలో ఫీవర్ సర్వే, వెక్టార్ కంట్రోల్, హైజీన్ వంటి కార్యక్రమాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రజలు డ్రైడే కార్యక్రమాన్ని పాటించాలన్నారు. ప్రాథమిక స్థాయిలో లార్వాలను గుర్తించడం ద్వారా దోమలను అరికట్టవచ్చన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య సిబ్బంది వెంకటలక్ష్మి, హరినాథ్‌బాబు, కాంతారావు, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

నీటి నిల్వలు దోమలకు నిలయాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): నీటి నిల్వలు దోమలకు నిలయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.వి.లక్ష్మణరావు అన్నారు. డాక్టర్ వై.ఎస్.ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 24, 25, 26 వార్డులలో మంగళవారం ఫీవర్ సర్వే, వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిగింది. వార్డుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శులు విజయలక్ష్మి, భారతి, ఆరోగ్య సహాయకులు ప్రసాద్‌బాబు, కాంతారావు, ఆశా కార్యకర్తలు బేబి రాణి, కుమారి, లక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.


మోదుగ గుంట గ్రామంలో దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మొక్కల పంపిణీ


రాయకుదురులో మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వీరవాసరం: ధ్యానగురువు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు లక్షల మొక్కలు నాటాలనే సంకల్పంతో బృందావనం ప్రేమికులు , పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రాయకుదురు, కొణితివాడ హైస్కూల్ పిల్లలందరికి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణం-మొక్కల పెంపకం అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్ఎం కానుకొలను శ్రీనివాసరావు, మండా రామకృష్ణ మాట్లాడుతూ మొక్కలను శ్రద్ధగా పెంచి భావితరాలకు మనం ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ప.గో.జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ కో ఆర్డినేటర్ కేవీడీ ప్రసాద్, చివటం నాగేంద్ర, కె.మోహన్, ఎన్.సుబ్బరాజు పి.బాబి అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం డిపో పరిధిలో ఉన్న 5 మండలాలలో ఉన్న ప్రయాణికుల సమస్యలను తెలుసుకునేందుకు బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12.00 గంటల నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రయాణికులు 99592 25485కు ఫోన్ చేసి సమస్యలను తెలపాలని కోరారు.

షష్ఠి ఆదాయం రూ.1,06,185

ఆకివీడు: షష్ఠి ఉత్సవం సందర్భంగా స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి రూ. 1,06,185 ఆదాయం వచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ మంగళవారం తెలిపింది. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించినట్లు తెలిపారు.

టాలెంట్ టెస్ట్‌లో దండగర్ర విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ చూపిన విద్యార్థినులతో ఉపాధ్యాయుడు

తాడేపల్లిగూడెం రూరల్: ఎన్సీఈఆర్‌టీ, విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహించిన విద్యార్థి విజ్ఞాన్ మంథన్-2023-24 జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండలంలోని దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 15మంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూలు ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం సీహెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి 15మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. వీరిలో ఆరవ తరగతికి చెందిన మైనం జ్యోతి వెంకట మాధురి, మైనం జ్యోత్స్న నాగవెంకటలక్ష్మి ప్రథమ స్థానం సాధించగా, వి.మోహిని నాగరమ్య (7వ తరగతి), యెగ్గిన పూర్వజలక్ష్మి (8వ తరగతి), బి.మోహన వెంకట సాయి (10వ తరగతి)లు ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం చంద్రశేఖర్ వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు ల్యాబ్ సామగ్రి అందజేత

నరసాపురం రూరల్: విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలను సమకూరుస్తుందని, దీనికి ప్రైవేటు వ్యక్తులు, సంస్థల సహాయం తోడైతే విద్యాలయాలు మరింత పురోగతి చెందుతాయని ప్రధానోపాధ్యాయురాలు ఎం.బాలనాగమణి అన్నారు. మంగళవారం నరసాపురం మండలంలోని సారవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసవి క్లబ్ నరసాపురం టీమ్ 2020 ఆధ్వర్యంలో రూ.80 వేల ఖరీదు చేసే సైన్సు పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కైల లావణ్య సతీష్ వాసవీక్లబ్ టీమ్ 2020 సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు ఎ.మురళీ ఫణికుమార్, దేవత వెంకట సుబ్బారావు, వెంకట సోమరాజు గుప్త, ఎ.బద్రి వెంకట సుబ్బారావు, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

పెనుగొండ: ప్రతి విద్యార్థీ సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి కృషి చేయాలని పెనుగొండ మండల విద్యాశాఖాధికారి డి.శుభాకరరావు అన్నారు. మంగళవారం పెనుగొండ ఎస్వీకేపీ అండ్ కేవీఆర్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు. విజ్ఞాన శాస్త్రం పై అవగాహన పెంచుకోవడం వల్ల సృజనాత్మకత పెరుగుతుందన్నారు. మండలం నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఎస్వీకేపీ అండ్ కేవీఆర్ బాలికోన్నత పాఠశాల, చెరుకువాడ,వడలి, సిద్ధాంతం, ఇలపర్రు, దేవ జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 21 మంది విద్యార్థులు 21 ప్రాజెక్టులతో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనగా విజేతలు వ్యక్తిగత విభాగంలో వడలి జెడ్పీ పాఠశాలకు చెందిన ఎం.యోగి, గ్రూపు విభాగంలో ఎస్వీకేపీ అండ్ కేవీఆర్ బాలికొన్నత పాఠశాల విద్యార్థిని కె.బాలవర్షిణి, ఉపాధ్యాయ విభాగంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు చెందిన సీహెచ్ మధులతలను ఎంపిక చేసినట్లు ఎంఈఓ-2పి రామకృష్ణ తెలిపారు. వీరు జిల్లా స్థాయిలో భీమవరంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని వివరించారు.